# సవాళ్లను ఎదుర్కొంటేనే వృద్ధి

- కేంద్రమంత్రి పురందేశ్వరి
- హెచ్ఎంఏ వార్షిక అవార్డుల ప్రదానం

కవాడిగూడ, న్యూస్‌లైన్: ప్రపంచంలోనే భారత్ సూపర్ ఎకానమిక్ పవర్‌గా (మహా ఆర్థిక శక్తిగా) అవతరించనున్నదని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ సహాయ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఏ) 38వ వార్షిక అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం సాయంత్రం లోయర్ ట్యాంక్ బండ్ ఎక్స్‌పోటెల్ హోటల్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా పురందేశ్వరి హాజరై మాట్లాడుతూ 21వ శతాబ్దంలోనే భారత్, చైనాలు గొప్ప ఆర్థికశక్తులుగా ఎదగనున్నాయని, 20 ఏళ్ల కింద మనదేశం ఇంత అభివృద్ధి చెందుతుందని, ఆర్థిక పురోగతిని సాధిస్తుందని ఏ ఒక్కరూ ఊహించలేదని పేర్కొన్నారు. కంపెనీల అభివృద్ధిలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని, ఎప్పటికప్పుడు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని..అప్పుడే వృద్ధి సాధ్యమని వివరించారు. కార్యక్రమంలో పెన్నార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎండీ సిహెచ్.అనంతరెడ్డి మేనేజర్ ఆఫ్ ద ఇయర్ అవార్డును, డీఆర్‌డీఓ సైంటిస్ట్ డాక్టర్ ప్రహ్లాద్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్‌ను, వంక రవీంద్రనాథ్ ఎంట్రప్రిన్యూయర్ ఆఫ్ దఇయర్‌ను ఏ.వి.ఎస్.ఎస్.సి ప్రసాద్, స్మాల్ స్కేల్ ఎంట్రప్రిన్యూయర్ ఆఫ్ ద ఇయర్‌ను, సురాజిత్ బెనర్జీ యంగ్ మేనేజర్ ఆఫ్ ద ఇయర్‌ను, బి.విజయభాస్కర్‌రెడ్డి హెచ్ఆర్ మేనేజర్ ఆఫ్ దఇయర్‌ను, రావు కరుసాల ఐటీ ప్రొఫెషనల్ ఆఫ్ ద ఇయర్ అవార్డును, హేమజైన్ హెచ్ఎంఏ మెంబర్ ఆఫ్ ద ఇయర్ అవార్డులను అందుకున్నారు.



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి పురందేశ్వరి